# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

"డాడీ! మా మేథ్స్ లెక్చరర్ మిమ్మల్ని కలవాలనుకుంటున్నారు" అంది సాహిత్య బ్రష్‌తో శకుంతల చిత్రానికి వన్నెలు దిద్దుతున్న రాఘవనుద్దేశించి.

"అలాగా! ఏం లెక్కల్లో మార్కులు తక్కువ వచ్చాయా?" అన్నాడు రాఘవ పరధ్యానంగా.

"అదేమిటి డాడీ అలా అడుగుతారు? మొన్ననేగా నా ప్రోగ్రెస్ రిపోర్టు చూసి నూటికి 90 మార్కులు... వెరీగుడ్ అంటూ మెచ్చుకున్నారు."

"అవునవును. మరి మీ మాస్టారు ఎందుకు కలుసుకోవాలనుకున్నారు!"

"ఆయనకి మీరు బాగా తెలుసుట. పరిచయస్థు



# తేలుకుట్టిన దొంగ

**- ఈరంకి ప్రమీలారాణి**

## చూపు

"ఛీ రాక్షసీ!" కోపంగా అన్నాడు భర్త.

"పెళ్లయిన కొత్తల్లో నేను రంభలా ఉంటాననేవారు. ఇప్పుడు మీ కళ్లకి రాక్షసిలా కనిపిస్తున్నానా?" ఉక్రోషంగా అంది భార్య.

దానికా భర్త ప్రశాంతంగా ఇలా బదులిచ్చాడు.

"అప్పట్లో నా కళ్ళకి కళ్లజోడు ఉండేది కాదుగా!"

– భానుకిరణ్ (సీతాఫల్‌మండి)

## పశువుల డాక్టర్

"కోరి కోరి పశువుల డాక్టర్‌ను పెళ్లి చేసుకోవడం తప్పైపోయిందే" అంది సుందరి.

"ఏమైందే?" అడిగింది దివ్య.


"నన్ను ఎప్పుడు తిట్టినా పంది, ఎద్దు, దున్న, కుక్క, కోతి అంటూ తిడుతున్నాడే!" బావురుమంది సుందరి.

## ఇడ్లీ

"ఇదేమిటయ్యా! నేను అడిగింది ఒక ప్లేటు ఇడ్లీయేగా! మరి రెండు ప్లేట్లు తెచ్చావేం?"

"మా హోటల్లో ఒక ప్లేటు ఇడ్లీ ఆర్డర్‌స్తే మరో ప్లేటు ఫ్రీగా ఇడ్లీ ఇస్తాం. ఎటూ అన్నీ నిన్న చేసినవేగా!" వినయంగా చెప్పాడు సర్వర్.

– పి.వి.రమణకుమార్ (చిలకలూరిపేట)




లట."

"అలాగా! ఇంతకీ ఆయన పేరు?"

"విజయకృష్ణ!"

ఈ పేరుగల వాళ్లెవ్వరూ తన పరిచయస్తుల్లో లేరే!

"ఆయన ఇంటి పేరు!"

"డి!"

"అంటే!"

సాహిత్యకు సహనం నశించింది.

"డాడీ! ఇన్ని ప్రశ్నలు మీరు నన్ను అడుగుతున్నారు. బాగుంది. నేను మా లెక్చరర్‌ను అడిగితే బావుంటుందా?"

"నిజమే! మరి ఆయన్ని కలిస్తే బాగుంటుంది? మనింటికి టీకి పిలుద్దామన్నా చూస్తున్నావుగా ఈ ఎగ్జిబిషన్ హడావుడి!"

"ఆ మాట ఆయనే అన్నారు ఆర్ట్ ఎగ్జిబిషన్ అయ్యాకే కలుద్దామని!"

"సరే. అయితే ఆలోచిద్దాం."

ఆ మాటతో తృప్తిపడింది సాహిత్య.

***

వృత్తిరీత్యా చిత్రకారుడైన రాఘవ ఏమీ కష్టపడకుండా ఆ స్థాయికి రాలేదు. అతని ఇబ్బందులు విన్నవారెవరైనా పొరపాటున కూడా లలిత కళల జోలికి పోకూడదంటారు. కానీ ప్రస్తుతం అతను ఆంధ్రదేశంలో ప్రసిద్ధ చిత్రకారుడు. ఎన్నోసార్లు తన చిత్రాల ప్రదర్శన ఏర్పాటుచేసి తద్వారా కీర్తి ప్రతిష్ఠలను, డబ్బును ఆర్జించాడు. రాఘవని తెలుసున్నవాళ్ళు చాలామంది వుంటారు. వారిలో ఈ విజయకృష్ణ ఎవరు? రాఘవకి పదిరోజులదాకా ఏ విషయం గురించి ఆలోచించే తీరికలేదు. చెన్నైలో చిత్రాల ప్రదర్శన ముగించుకుని ఆ రోజే ఇంటికి తిరిగి వచ్చాడు రాఘవ.

"హమ్మయ్య వచ్చారా? తుపాను గురించి రేడియోలో, టీవీలో చెబుతున్నారు. వర్షాలు పడకుండా వచ్చేసారు. అంతేచాలు" ఆర్ట్ ఎగ్జిబిషన్ ముగించుకుని వచ్చిన రాఘవతో అంది లావణ్య.

"తుపాను వస్తే ఏమవుతుంది? నేనేం చిన్న వాణ్ణా?"

భార్య కంగారుకి నవ్వొచ్చింది రాఘవకు.

"డాడీ! ఎగ్జిబిషన్ బాగా జరిగిందా?" సాహిత్య అడిగింది.

"ఆ...ఆ... బాగానే జరిగింది. నాకేమైనా ఉత్తరాలు వచ్చాయా?"

"రాలేదు. మా మాస్టారు మీరు వూరునుండి వచ్చారా అని అడిగారు."

సాహిత్యకు తన లెక్చరర్‌ను ఇంటికి పిలవాలని ఒకటే ఆశగా వుంది. తండ్రి ఆర్టిస్టు కాబట్టి ఇల్లంతా ఆర్టిస్టిక్‌గా వుంటుంది.. చాలామంది తమ ఇల్లు చాలా బావుంటుందని అంటారు. అలాంటి ఇల్లు తన మాస్టారుకి చూపించాలని ఆ పిల్ల ఆరాటం.

"అలాగే! వీలు చూసుకుని రెండు మూడురోజుల్లో పిలుద్దాం" అన్నాడు రాఘవ.

ఆ రాత్రికి తుపాను వచ్చే వాతావరణం మరింత ఎక్కువైంది.

"అబ్బ... ఆ కిటికీ తలుపు మూయండి. చల్లగాలి వేస్తోంది" అంది లావణ్య రగ్గు పూర్తిగా కప్పుకుంటూ.

"చూడు. ఆ నల్లటి మబ్బులతో చంద్రుడు ఎలా దాగుడుమూతలు ఆడుతున్నాడో?" అన్నాడు రాఘవ కిటికీలోంచి ఆకాశంలోకి చూస్తూ.

"బాగానే వుంది కవిత్వం. ముందు ఆ తలుపు మూయండి."

రాఘవ కిటికీ తలుపు మూసి గదిలోంచి బాల్కనీలోకి వచ్చాడు. వాతావరణం చాలా చల్లగా వుంది. నల్లటి మబ్బులు చంద్రుడి తెల్లరంగు తాము కూడా పూసుకోవాలన్నట్టు చంద్రుడిని పట్టుకుందుకు ప్రయత్నిస్తున్నాయి. చంద్రుడు మబ్బులకు అందకుండా పరుగులు తీస్తున్నాడు. సప్తవర్ణాలతో ఆడుకునే రాఘవకి ఆకాశంలో కనబడే ఈ నలుపు తెలుపు దోబూచులాట తమాషాగా వుంది. ఇటువంటి వాతావరణంలోనే... సరిగ్గా ఇటువంటి వాతావరణంలోనే... ఎక్కడో పిడుగు పడింది. తను...తను... ఒకప్పుడు ఆత్మహత్య చేసుకోవాలనిపించింది. అవును...విజయకృష్ణ... అతనెవరో గుర్తుకొచ్చింది.

***

"ఛీ... ఇటువంటి జీవితం పగవాడిక్కూడా వద్దు బాబూ" వంటింట్లోంచి లావణ్య విసుక్కుంటోంది. రేడియోలో వార్తలు వింటూ కాఫీ తాగుతున్న రాఘవకి ఆ రుసరుసలెందుకో అర్థం కాలేదు.

"ఏమిటి లావణ్యా! ఎందుకా విసుగు!"

"ఎందుకా! ఈ సంసారం ఈదుతున్నందుకు?"

"ఏమైంది. ఇప్పుడేం లోటొచ్చింది!"

"ఇలా వచ్చి ఈ వంటింట్లో చూడండి ఏమైందో తెలుస్తుంది! పప్పుంటే ఉప్పుండదు. ఉప్పుంటే కూర ఉండదు. రేపటి నుండి పాలు పోయనని చెప్పి వెళ్లాడా పాలవాడు!"

"అదేమిటి! పాలవాడికి ఇమ్మని నీకు ఐదువందలు ఇచ్చానుగా!"

"అది ఏమూలకి! మీరా డబ్బు ఇచ్చిన రోజే మీ

అక్కగారూ, పిల్లలు వచ్చారు. ఆవిడకి చీర, ఇంట్లోకి సరుకులు... వీటికి సరిపోయింది.''

"మన ఇబ్బందుల్లో మా అక్కకి చీరెవరు కొనమన్నారు?''

"కొనకపోతే బావుంటుందా? ఇవన్నీ ఆడవాళ్ళ ఇబ్బందులు, మీకు చెప్పినా అర్థంకాదు.''

"తీరికూర్చుని డబ్బు ఖర్చు పెట్టి నన్నాంటావేమిటి?''

"కూర్చుని తిన్నా తరగని ఆస్తి సంపాదించకూడదా? ఇప్పుడు ఎవరు వద్దన్నారు?'''

"లావణ్యా! ఇప్పుడు నీకేం లోటు వచ్చింది? ఎందుకలా అరుస్తావ్?''

"అవును. నాది అరుపులే. ఎందుకు చాలీచాలని బ్రతుకు? ఒక్కగానొక్క కొడుకని మావాళ్ళు మీకిచ్చి చేసారు. ఛ... ఏం జీవితం? అన్నిటికీ వెదుకులాట. ఎవర్నని ఏం లాభం? నా తలరాతని తిట్టుకోవాలి'' లావణ్య అలా గొణుక్కుంటూనే వుంది.

ఒక్కొక్కప్పుడు ఆనకట్ట కట్టిన దగ్గర నుండి ప్రవాహ వేగం ఎక్కువవుతుంది. లావణ్య వాక్ప్రవాహం అటువంటిదే. రాఘవ మాట్లాడకుండా తను తయారై పిల్లల్ని తయారుచేసి స్కూలుకు వెళ్లిపోయాడు.

***

రాఘవ తండ్రి గవర్నమెంటు ఆఫీసులో క్లర్కు. ఆయనకి ఇద్దరు అమ్మాయిల తరువాత పుట్టిన వాడు రాఘవ. అతనికి ఎలా ఆసక్తి కలిగిందో చిన్నప్పటి నుండి చిత్రకళపై ఆసక్తి కలిగింది. తల్లిదండ్రులను ఒప్పించి ఒక విధంగా బలవంతం చేసి అతను ఆర్ట్ స్కూల్లో చేరాడు. అత్తెసరు మార్కులతో బి.కాం పాసయినా మంచి చిత్రకారుడిగా గుర్తింపు పొందాడు. కానీ ఆ కళ అతనికి ఉద్యోగం రావడానికి సాయపడలేదు. చాలా ప్రయత్నాలు చేసి చేసి చివరికి ఒక ప్రయివేటు స్కూల్లో డ్రాయింగ్ టీచర్గా స్థిరపడ్డాడు. సొంత ఇల్లు, ఉద్యోగం ఉన్నాయని లావణ్య తల్లిదండ్రులు ఆమెనిచ్చి పెళ్లి చేసారు. అయితే అత్తమామలు బ్రతికున్నంతకాలం లావణ్యకి పెద్ద సమస్యలేమీ ఎదురుకాలేదు. వారిద్దరూ పోయాక ఇద్దరు ఆడపిల్లల్ని, భర్త చాలీ చాలని సంపాదనని చూశాక అతనిపై తేలికభావం ఏర్పడసాగింది.

ఇటువంటి పరిస్థితుల్లో రాఘవ ఉద్యోగం పోయింది. 'ఇప్పుడందరూ కంప్యూటర్స్ కావాలంటున్నారు. ఈ బొమ్మలెవరికి కావాలి?' అంటూ స్కూలు మేనేజ్మెంట్ అతని ఉద్యోగాన్ని తొలగించింది. అతని ఉద్యోగం పోయినరోజు లావణ్య భద్రకాళే అయింది. చాలీచాలని సంపాదన అయినా నెలకు ఆ మాత్రం ఆదాయం అయినా రాకపోవడం, చెప్పుకోవడానికి ఒక హోదా అంటూ లేకపోవడం ఆమెను పిచ్చిదాన్ని చేశాయి. ఆ రోజు ఆమె రాఘవని అన్న మాటలు విన్న మరో మగాడెవరైనా ఆమెను ఇంట్లోంచి తన్ని తగలేసేవారు, విడాకులిచ్చేవారు. రాఘవ ఈ రెండూ చేయలేదు. భార్యని సంతోష పెట్టలేని అతని ఆర్థిక పరిస్థితి అతనిని ఆత్మహత్యకు పురిగొల్పింది. ఏడురంగులు మిశ్రమం చేసి జీవనోపాధి వెతుక్కోవాలనే అతను, చావడానికి చిక్కటి నల్లరంగుగల తుపాను రాత్రిని ఎంచుకున్నాడు. అర్ధరాత్రి వేళ ఊరికి దగ్గరగా వున్న కొండ ఎక్కి క్రింద నుండి ప్రవహించే నదిలో దూకాలని అతని ఆలోచన. తెలిసున్నవాళ్లెవ్వరూ పలకరించకుండా ఆ తుపాను వాతావరణం అతనికి సహకరించింది. నదివరకు నడిచి కొండ ఎక్కేంతవరకు అతని ప్రయాణం నిరాటంకంగా సాగింది. నదిలో దూకబోతుంటే కాస్త భయం, పిల్లలపైగల బాధ్యత, లావణ్యపై జాలి తటపటాయించేట్టు చేస్తున్నాయి. తన పక్కనే ఏదో ఆకారం వున్నట్లు అతను గ్రహించాడు. ఇంతలో మెరుపు మెరిసింది. ఆకారం స్పష్టంగా కన్పించింది. 'కొంపదీసి దెయ్యం కాదు కదా!' అలాంటి పరిస్థితుల్లోనూ అతనికి నవ్వొచ్చింది. ఆత్మహత్య చేసుకుంటే తనే దెయ్యంగా మారతాడేమో!

అయినా ప్రక్కనున్నది ఎవరో తెలుసుకోవడానికి అతని దగ్గరగా వెళ్లాడు. అప్పుడప్పుడు మెరిసే మెరుపులే వెలుగుకు ఆధారంగా వున్నాయి. సుమారు ఇరవై సంవత్సరాల వయసున్న యువకుడు. బ్రతికున్న మనిషే. రాఘవకి ధైర్యం వచ్చింది.


"ఎవరు బాబూ నువ్వు...మాట్లాడవేం'' అడిగాడు.

ఆ అబ్బాయి మాట్లాడలేదు.

"ఫ్రెండ్స్‌తో పిక్నిక్ వచ్చి తప్పిపోయావా? ఇటువంటి వాతావరణంలో ఈ కొండ మీద తెల్లవార్లూ ఉంటానని పందెం వేశావా? లేక గర్ల్‌ఫ్రెండ్‌తో గొడవ పడ్డావా?''

దేనికీ ఆ అబ్బాయి మాట్లాడలేదు. అసలే హోరు గాలి, నది ఒడ్డు కావడంతో చాలా ఎక్కువగా ఉంది గాలి. రాఘవ ఊరుకోలేదు.


"చూడు బాబూ! నేను నీకంటే పెద్దవాడిని. ఇటువంటి వాతావరణంలో నువ్విక్కడ ఉండడం అంత మంచిది కాదు!''




## ఆడపిల్లలు తగ్గిపోతున్నారు

అప్పట్లో ఆడపిల్ల పుడితే ఇంటికి లక్ష్మి వచ్చిందని అల్లారుముద్దుగా చూసుకునేవారు. కానీ ఇప్పుడు ఆ రోజులు పోయాయి. ఆడపిల్ల కడుపులో పడ్డప్పటినుండి అన్నీ కష్టాలేనని తల్లిదండ్రుల అభిప్రాయం. బిడ్డ పుట్టకముందే కడుపులో వున్నది ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యకు పాల్పడుతున్నారు. మధ్యతరగతివారే ఎక్కువగా ఈ పాపానికి ఒడిగడుతున్నారని తెలిసింది. టెక్నాలజీ డెవలప్ అయ్యేకొద్దీ ఇలాంటి కష్టాలు కూడా ఎదురవుతాయి. రాబోయే కాలంలో మెడికల్ టెక్నాలజీ మరింత డెవలప్ అయ్యి, మరింత ముప్పు రాబోతుందని ప్రముఖ రేడియాలజిస్టులు అంటున్నారు. వెయ్యిమంది అబ్బాయిలుంటే, 793 మంది మాత్రమే ఆడపిల్లలు వుంటున్నారని, పంజాబ్ తరహాలోనే మన రాష్ట్రంలోనూ ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతోందని, భవిష్యత్తులో ఆడపిల్లల సంఖ్య మరింత తగ్గిపోతుందని ఒక సర్వేలో తేల్చిచెప్పారు.

– శశి





## కుర్ర హీరోలతో నగ్మా

'అల్లరిరాముడు'లో జూనియర్ యన్టీఆర్‌కి అత్తగా నటించిన నగ్మాకి ఆ తరువాత అలాంటి కుర్రహీరోల పక్కన హీరోయిన్‌గా కూడా నటించాలని వుందిట వాళ్ళు ఒప్పుకుంటే! 'నిను చూడక నేనుండలేను' చిత్రంలో సచిన్ పక్కన ఓ స్పెషల్ సాంగ్ కూడా చేసింది. ఉదయ్‌కిరణ్, తరుణ్, జూనియర్ ఎన్టీఆర్‌ల సరసన నటించమంటే డేట్స్ ఇచ్చేసి రెమ్యూనరేషన్ తగ్గించి నటించేయాలని వుందిట! (కానీ నిర్మాతలు రెడీగా ఉండొద్దూ!)

## వంశీ సినిమాలో శ్రీకాంత్

''ఎన్ని సినిమాలు చేసినా ఇంతవరకూ వంశీతో చేయలేకపోవడం నాకు బాధగా ఉండేది. అయితే ఇప్పుడు ఆ కోరిక కూడా తీరిపోయింది 'దొంగరాముడు అండ్ పార్టీ' ద్వారా. వంశీ స్టయిలే వేరు. ఆ సినిమా నా లైఫ్‌కే కొత్త టర్నింగ్'' అంటూ మురిసిపోతున్నాడు శ్రీకాంత్. అవున్మరీ! వంశీనా! మజాకా!

-ప్రియ

"మరి మీరెందుకొచ్చారు?'' మొదటిసారి గొంతు విప్పాడా అబ్బాయి.

'ఆత్మహత్య చేసుకుందుకు...' అనబోయి ఆగిపోయాడు రాఘవ. కొంపదీసి ఈ అబ్బాయి అందుకేనేమో... మనసులో మాట చెప్పకుండా "నేనొక చిత్రకారుడిని. 'కల్లోలిత హృదయం' అనే చిత్రం వేయడానికి సింబాలిక్‌గా ఈ వాతావరణం చూడడానికి వచ్చాను'' అన్నాడు రాఘవ.

ఆ అబ్బాయి నమ్మాడో లేదో తెలియదు. మాట్లాడలేదు.

"చెప్పు బాబూ ఎందుకొచ్చావ్?'' మళ్ళీ అడిగాడు రాఘవ.

"మీకెందుకు?''

"నేను అడిగిన ప్రశ్నల్లో ఏదో ఒకటి నీకు సరిపోతే తీసుకువెళ్లి మీ ఇంట్లో నిన్ను అప్పజెప్పడానికి!''

మెరుపు వెలుగు వచ్చినప్పుడే ఇద్దరి మొహాలు కన్పిస్తున్నాయి. రాఘవకి విసుగొచ్చింది. అయినా సహనంగా ఆ అబ్బాయినే చూడసాగాడు. గాలి వేస్తోంది తప్ప వర్షం పడడంలేదు.

"చెప్పు బాబూ ఏం జరిగింది? ఎందుకు వచ్చావిక్కడికి?'' ఆ అబ్బాయి భుజంపై చేయి వేసాడు. ఈసారి అతని భుజాలు కదులుతున్నాయి. ఆ కుర్రవాడు మోకాళ్లలోకి తలవంచుకు కూర్చున్నాడు. భుజాలు కదులుతూండడంతో అతడు దుఃఖిస్తున్నట్లు అర్థమై రాఘవ మనసు జాలితో నిండిపోయింది. తన మనసును గాయపరచినట్టే ఇతన్ని కూడా మనుషులో, పరిస్థితుల్లో గాయపరచి ఉండాలి. ఇలా ఓదార్చేవాళ్ళు లేక తను ఆత్మహత్యకు యత్నించాడు.

"చెప్పు బాబూ! సమస్యలు అందరికీ వస్తాయి. ఎదుటి మనిషికి చెప్పుకుంటే కొంత బాధ తగ్గుతుంది.''

"నా పరీక్ష పోయిందంకుల్!''

"అంతేనా! దానికే ఇంత నిర్మానుష్యమైన ప్రదేశంలో, ఈ వాతావరణంలో కూర్చుని ఏడుస్తారా?''

"అదేమిటంకుల్! అలా అంటారు. నేను చెబుతున్నది ఎమ్‌సెట్ ఎగ్జామ్ గురించి.''

రాఘవ ఆశ్చర్యపోయాడు. చూస్తుంటే ఈ కుర్రాడు గొప్ప నిరాశలో వున్నట్టు న్నాడు.

"నీకెవరూ లేరా'' అడిగాడు రాఘవ.

''ఉన్నారంకుల్! అమ్మా... నాన్నా, చెల్లీ ఉన్నారు!''

"మరి... వాళ్ళేమైనా అన్నారా?''

"లేదు. ఏమీ అనలేదు.''

"మరి!'' అబ్బాయి పరిస్థితి రాఘవకి అర్థం కావడంలేదు.

"ఇంత వయసొచ్చి రెండుసార్లు ఎమ్‌సెట్ పరీక్ష పోతే ఎవరైనా ఏమైనా అనేవరకు ఆగాలా! అందుకే ఈ నదిలో దూకి ఆత్మహత్య చేసుకుందామనుకున్నాను.''

రాఘవ గొంతు తడారిపోయింది. ఎంత ధైర్యం. అతను ఉలిక్కిపడ్డాడు. మరి తను చేసేది!

ఆ అబ్బాయికి ఒక్కసారిగా మాటలు పుట్టుకొచ్చాయి.

"మాది మధ్య తరగతి కుటుంబం అంకుల్. మా నాన్నగారు ప్రైవేటు ఫ్యాక్టరీలో సూపర్‌వైజర్. నాకొక చెల్లెలు ఉందని చెప్పానుగా. మా ఇద్దరినీ బాగా చదివించాలని మా నాన్నగారి ఆశ. ఆయన రోజూ వాళ్ళ ఇంజనీర్లను చూసి... చూసి నన్నూ ఇంజనీర్‌ను చేయాలనుకున్నారు. నానా అవస్థ పడి నన్ను మంచి కోచింగ్ సెంటర్‌లో కూడా జాయిన్ చేసారు. నా ఖర్మో, దురదృష్టమో రెండుసార్లు ఎమ్‌సెట్‌లో సీటు రాలేదు. మా నాన్నగారి ముఖం చూడడానిక్కూడా ధైర్యం చాలలేదు.''

"చావడానికి మాత్రం ధైర్యం వచ్చిందేం'' తన కంఠంలో కఠినత్వం తనకే ఆశ్చర్యంగా వుంది రాఘవకి.

"అదేమిటంకుల్!'' దీనంగా అన్నాడా అబ్బాయి.

"లేకపోతే ఏమిటి? మీ నాన్నగారు నిన్ను ఇంజనీర్‌గా చూడాలనుకున్నారు. అది వీలు కాకపోతే నీకు చాతకాకపోతే చచ్చిపోవడమేనా?''

'మైడియర్ రాఘవా! భార్యాబిడ్డల్ని పోషించాల్సిందిపోయి చచ్చిపోవడమేనా' మనసు రాఘవని ప్రశ్నిస్తోంది.

"నా చెల్లెలికి ర్యాంక్ వచ్చింది. రేపో ఎల్లుండో ఇంజనీరింగ్‌లో చేరుతోంది.''

"మరింకనేం. మీ నాన్నగారి కోరిక నువ్వు కాకపోతే మీ చెల్లెలు తీరుస్తుంది.''

"చెల్లెలు ఇంజనీరు, అన్న ఎందుకూ పనికిరానివాడనిపించుకోవాలా?'' రోషంగా అన్నాడా అబ్బాయి.

"ఆత్మహత్య చేసుకున్న పిరికివాడు అనిపించుకుంటావా?''

"మరేం చేయాలంకుల్!''


"ఎమ్‌సెట్ కాకపోతే వేరే కోర్సులు లేవా?''

"కానీ నామీద ఇంత ఖర్చుపెట్టి...''

"నువ్వు చచ్చిపోతే ఆ డబ్బంతా తిరిగి వస్తుందా? నీ చదువు గురించి గొప్ప ఆశలు పెట్టుకుని నిన్ను ఇబ్బంది పెట్టి చంపుకున్నామే అని మీవాళ్ళు ఏడవరా? చూడు... అన్నట్టు నీ పేరు!''

"విజయకృష్ణ''

"ఇంకేం... విజయం నీ పేరులోనే వుంది. నీకు



బాగా ఇష్టమైన సబ్జెక్ట్!''

''లెక్కలు!''

''దానిలోనే బిఎస్‌సి చదువు. ఆ తరువాత పై చదువులు... డాక్టరేట్... కంప్యూటర్ ఇలా ఎన్నో చదవవచ్చు.''

'చాలా బాగుంది రాఘవా! గొప్ప చిత్రకారుడివైన నువ్వు ఆ అబ్బాయి భవిష్యత్తును బాగానే చిత్రిస్తున్నావే! ఇందులో ఏ ఒక్క మాటైనా నీకు నువ్వు ధైర్యం చెప్పుకోగలుగుతున్నావా?' రాఘవ అంతరాత్మ ప్రశ్నిస్తోంది.

విజయకృష్ణలో కొంచెం ధైర్యం కలుగుతోంది.

''రోడ్డు పక్కనున్న చెట్టుని కొట్టివేస్తే నాలుగురోజుల్లో చిగురు పెట్టుకొస్తుందే! దానికంటే తీసిపోయావా? నువ్వు పరీక్ష పోతేనే ఇంత బాధ పడుతున్నావే! అలాంటిది వాళ్లు కని పెంచిన కొడుకు చనిపోతే మీవాళ్ళు ఏమైపోతారు? అన్నకు లేని చదువు నాకెందుకని నీ చెల్లెలు బాధపడుతూ సరిగ్గా చదవగలదా? కాలేజీలో ఆ అమ్మాయిని అందరూ వింతగా చూడరా? మీవాళ్ళ పరువు మర్యాదలు నిలబెడుతున్నాననుకుంటున్నావు కానీ వున్న మనశ్శాంతిని పోగొడుతున్నావు!''

'భేష్ రాఘవా! ఉపన్యాసం బాగుంది. నువ్వు ఏ పని చేయబోయావో అదే పని ఈ విజయకృష్ణ చేయబోతుంటే అడ్డుకుంటున్నావు. మరి నీవాళ్ళ గురించి నువ్వు ఆలోచించవా?' రాఘవలో రాఘవ ఆలోచిస్తున్నాడు.

తూర్పున వెలుగురేఖలు విచ్చుకుంటున్నాయి.

''నేను రానంకుల్!''

''మళ్ళీ అదేమాట. వివేకవంతులు ఎదుటివాళ్లు చెప్పిన దాని గురించి ఆలోచిస్తారు. మూర్ఖంగా మాట్లాడరు. చూడు... విజయ్! నేను చెప్పినట్లు కొన్ని ప్రయత్నాలు చేయి. ఆత్మహత్యదేముంది! ఈ కొండ, ఈ నది ఎక్కడికీ పోవు. పద!''

'అవునవును. నువ్వు కూడా ఇంటికి పద' రాఘవ మనసు అతడిని ఆదేశిస్తోంది.

విజయకృష్ణ ఇంక వాదించలేదు. ఇద్దరూ కొండ దిగుతున్నారు. కానీ భవిష్యత్తు గురించిన ఆలోచనలు ఇద్దరిలోనూ ఆ కొండకంటే ఎక్కువ ఎత్తుకు సాగిపోతున్నాయి.

ముఖ్యంగా రాఘవలో. రాత్రి నుంచి ఏవేవో చెప్పి ఈ అబ్బాయిని ఆత్మహత్యా ప్రయత్నం నుండి మరలించాడు. ఆ ప్రయత్నంలోనే తను వున్నడని తెలియనివ్వలేదు. అతను చిన్నవాడు కనుక తన మాట విన్నాడు. ఇద్దరు పిల్లల్ని, భార్యని వదిలిపెట్టి తను చావబోయాడు. లోకం తనను చూసి నవ్వదా!

విజయకృష్ణని ఏవేవో చేయమని చెప్పాడు. తను మాత్రం ఏవేవో ప్రయత్నాలు ఎందుకు చేయకూడదు? చేతిలో విద్య వుంది. దానిని ప్రపంచానికి నచ్చేటట్టు తను ప్రజెంట్ చేయగలగాలి. అవును... ఆత్మహత్య చేసుకోవడమేమిటి? ఛీ... రాఘవ కళ్లల్లో విశ్వాసం సూర్యకిరణాలంత వాడిగా కన్పిస్తోంది. ఆ ఆలోచనల్లో అతడు విజయకృష్ణ వీడ్కోలు పలకడం, వెళ్లిపోవడం ఏదీ గమనించ లేదు.

ఆ తరువాత రాఘవ తన చిత్రకళకు సంబంధించిన ఏ చిన్న పని చేయడానికి సిగ్గుపడలేదు. షాపుల బోర్డులు, స్కూటర్ నెంబర్ల దగ్గర నుండి వ్రాయడం మొదలుపెట్టాడు.

★★★

చప్పట్ల చప్పుడికి వర్తమానంలోకి వచ్చాడు రాఘవ.

''ఆ విధంగా... నా తల్లిదండ్రులు జన్మనిస్తే రాఘవగారు పునర్జన్మ ఇచ్చారు. చిత్రకారుడిగా ఆయన అనేక చిత్రాలు వేసి ఉండవచ్చు. కానీ వారు తీర్చిదిద్దిన సజీవ చిత్రాన్ని నేను. ఆత్మహత్య చేసుకోబోయేనని చెప్పడానికి నేను సిగ్గుపడడం లేదు. ఇలా జీవితాన్నించి పారిపోయే నాలాంటి వారందరికీ రాఘవగారిలాంటివాళ్ళు పక్క నుండి గీతాబోధ చేయలేరు. అందుకే ఇన్నాళ్ళు ఎవరికీ తెలియని విషయాన్ని సభాముఖంగా చెప్పి కొంతమంది పిరికివాళ్ళనైనా రక్షించాలని నా అభిప్రాయం'' విజయకృష్ణ ఉపన్యాసం సాగిపోతోంది.

ఫుల్‌సూట్‌లో డాక్టర్ విజయకృష్ణ ఎంత బాగున్నాడు! ఒకప్పుడు ఆవేశంగా, పిరికిగా, పిల్లాడిలా వున్నవాడు ఇతనేనా? రాఘవకి ఆశ్చర్యంగా ఉంది. ఆ తుపాను రాత్రి ఎవరైనా తనకు చెప్పాలనుకున్న మాటలు, తననుకున్న మాటలు ఇతడికి చెప్పాడు. ఆ మాటల ఫలితం నిలువెత్తు విగ్రహంగా కనబడుతోంది.

ఉత్తమ చిత్రకారుడిగా రాఘవ బహుమతి అందుకున్న సందర్భంలో అతడి అభినందన సభ అది. తనను అంత గొప్ప వ్యక్తిగా చిత్రిస్తున్న ఆ సభలో విజయకృష్ణ ఒకప్పటి ఓటమిని ఒప్పుకుని తన ధైర్యాన్ని చాటుకున్నాడు.

అలా తను ఏ ఒక్కరి దగ్గరైనా కనీసం భార్య దగ్గరైనా తన ఆత్మహత్య గురించి చెప్పుకున్నాడా? నిజానికి విజయకృష్ణను ఆత్మహత్య నుంచి తను రక్షించాడా? తనను విజయకృష్ణ రక్షించాడా?

★

## నటుడు

''నిన్ను ఎక్కడో చూసినట్లుగా ఉందే!'' అడిగింది అన్నపూర్ణమ్మ.

''ఈమధ్య రెండు టీవీ సీరియల్స్‌లో అడుక్కునేవాడిగా నటించానమ్మా'' చెప్పాడు బిచ్చగాడు.

## వాచ్‌మెన్

''ఆఫీసు అయిన తరువాత మన ఆఫీసుకే నైట్ వాచ్‌మెన్‌గా ఎలా వుంటావయ్యా'' అడిగాడు ఆఫీసరు.

''ఏం చేయమంటారు సార్! పగలంతా నిద్రపోవడంతో రాత్రి నిద్ర పట్టడంలేదు'' చెప్పాడు క్లర్కు.

## ఆఫీసర్

''ఏమండీ! మన అబ్బాయి భవిష్యత్తులో ఏసిబి ఆఫీసర్ అవుతాడు'' చెప్పింది భార్య.

''ఎలా చెబుతున్నావే?'' అడిగాడు భర్త.

''ఇంట్లో ఎక్కడ డబ్బు దాచినా వెతికి తీసేసుకుంటున్నాడండీ!''

## పాలు–నీళ్ళు

''అందరికంటే మన పాలవాడు లీటర్‌కు రూపాయి ఎక్కువ తీసుకుంటున్నాడేమిటి?'' అడిగాడు భర్త.

''ఉష్... అరవకండి. అందరి పాలవాళ్ళలాగా నీళ్లు కలవడు. మినరల్ వాటర్ కలుపుతాడు'' చెప్పింది భార్య.

– పి.వి. రమణకుమార్
(చిలకలూరిపేట)

